10

# బైబిల్‌నందు దేవుని యొక్క ఉద్దేశము

ఒక దానిని "ప్రభువైన యేసు నామమున" చేయుట అనగా ఏమైతే ఆయన అధికార పూర్వకముగా ఆజ్ఞాపించెనో వాటిని చేయుటైయున్నది. మనము యేసు అధికారము యొక్క సరిహద్దును దాటి యేమియు చేయరాదు.

యేసు యొక్క వాక్యము *ప్రతి దానిని* గూర్చి *వివరణాత్మకముగా* (నేరుగా) మాట్లాడనప్పుడు యేసు అధికారముచే మనము ప్రతి ఒక్కటిని ఎట్లు చేయగలము? మనము బైబిలు నియమములచే నడిపించబడవలెను. యేసు బోధ జీవితములోని ప్రతి అంశమునకును సరిపడునదైయున్నది. నేడు ప్రజలు జీవించుచున్న జీవితములో వచ్చు ప్రతి దానిని నేరుగా ప్రస్తావించక పోయియుండంగా, క్రీస్తు వాక్యము జీవితము నందలి ప్రతి అంశమునకు ఎలా వర్తించునని మనము ఎట్లు నమ్ముచున్నామో చూపవలెను.

అనేక మంది బైబిలు ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు తమ తర్కమును (reasoning) వివరించరు. అయినప్పటికి, ఉపాధ్యాయుడు తాను అటువంటి నిర్ణయానికి ఎలా రాగలిగెనో విద్యార్థులకు ఎటువంటి వివరణను ఈయకనే తన హేతువును (reasoning process) విద్యార్థులు అర్థము చేసుకొందురని ఉపాధ్యాయుడు భావించినప్పుడు తీవ్రమైన పరిస్థితులు ప్రతిఫలించును. యిలా అతడు విఫలమయ్యాడంటే మంచి బైబిలు పఠమునకు సంబంధించిన దశలను (steps) ఒకడు నేర్చుకోలేదని అర్థము. విద్యార్థులు దశలను (steps) అర్థము చేసుకొనిరని బోధకుడు ఊహించుచున్నప్పుడు బోధకుడు తన యొక్క ఆలోచనలో హేతుబద్ధముకాని నిర్ణయములను తీసుకొనెనని నమ్మి, వారు విన్న నిర్ణయములను విద్యార్థులు తిరస్కరింతురనునది కూడ దీని అర్థమైయున్నది. బోధకులు తమ తర్కముతో వివరించి తమ విద్యార్థులు హేతుబద్ధమైన నిర్ణయములను క్రమముగా గ్రహించుటకు సహాయపడవలెనన్న సలహా వారికి ఇవ్వబడెను.

బైబిలు పఠనము యొక్క ప్రక్రియలో హేతుబద్ధమైన దశలను (logical steps) అనుసరించుట ముఖ్యమైయున్నది. ఇట్లు చేయుట బైబిలు ఏమి చెప్పుచున్నదో దానికి సంబంధించిన సరియైన ముగింపులకు మనము వచ్చుటకు సహాయపడుట మాత్రమే కాదు అటువంటి ముగింపులను శ్రేష్ఠమైన రీతులలో అర్థము చేసుకొనుటకు మనలను తీసుకొని వచ్చును. ఆ కారణమును బట్టి, మనము కొన్ని ప్రాథమికమైన సంగతులను, తరచుగా పట్టించుకొనని వాటిని, బైబిలు పఠనము యొక్క అనేక రూపములను పరిశీలించుటకు మనము సమయమును కేటాయించవలెను.

## బైబిల్ ఉద్దేశముపై దృష్టి ప్రతిబింబించుట: దేవుని యెరుగుట

దీనిని ప్రారంభించుటకు ముందు, దేవుని చిత్తమును మానవులకు బయలుపరచు గ్రంథము బైబిలు యున్నదను వాదనను ఎందుకు మనము అంగీకరించవలెను అను దానిని గూర్చి మనము ఆలోచించుదము. క్రైస్తవులుగా, దీనిని సరిగా భావించుటకు మరియు ఈ

రచనల పఠనమునకు వెళ్ళుదము.

అయితే, ఒక్క క్షణం, ఆ ఊహా జనితమైన నిర్ణయమును దానిని యింతవరకు నమ్మనటువంటి ఒకనికి వివరించవలెనని పిలిచిరని భావించుకొనుము. మనము ఆ వ్యక్తికి ఎటువంటి సలహాను యివ్వగలము? ఎల్లకాలము ఉండు ప్రభావవంతమైన జవాబు ఏమిటనగా, బైబిల్ ఏ యితర పుస్తకముల వంటిది కాదని ఆ వ్యక్తి తనకు తాను గ్రహించునట్లు సహాయము చేయుటైయున్నది. బైబిల్‌ను మాత్రమే పరిశీలించునట్లు అతనికి సహాయము చేయుటచే మనము అట్లు చేయగలము. బైబిల్ మానవులచే పుట్టినది కాదని బైబిల్ యొక్క ఆధారములను చూపించుటచే అతనికి మనము సహాయము చేయగలము. అతడు ఒక మర్మమును పరిష్కరించుటకు ప్రయత్నించుచుండినట్లుగా అతడు ఆధారములను పరిశీలించును. మనము అతనికి ఆధారములను చూపుతూ, యితర యే పుస్తకములవలె కాక – యిది దేవునినుండి వచ్చెనని చూపించుచూ ఆ ఒక్కదానిపై దృష్టిని కేంద్రీకరించునట్లు అతనిని మనము ప్రోత్సహింతుము.

బైబిల్ రచనల యందు దేవుడు తన చిత్తమును ఎందుకు వెల్లడి చేసెనని కనుగొనుటకు యిదే ప్రక్రియను మనము ఉపయోగించుదము. బైబిల్ నిజముగా దేవుని యొద్ద నుండి వచ్చెనని చూపించుటకు మనము ప్రయత్నించుచుండినట్లుగా మనము ముందుకు పోదుము. దేవుడు ఏలాంటివాడు మరియు ఆ బోధల ద్వారా ఆయన ఏమి చేయుచున్నాడు అని చూచుటకు, *బైబిల్ బోధను మాత్రమే,* మనము ఆధారముగా పరిశీలించవలసిన అవసరత కలదు. దేవుని ఉద్దేశములను వెల్లడిచేయు మాటల (statements) పట్ల మనము ప్రత్యేకమైన శ్రద్ధను చూపించవలెను. అట్టి ఉద్దేశములను ఏ రీతిగా ఆయన మానవులతో మాట్లాడెనో కూడ మనము గమనించవలెను.

అనేక బైబిల్ లేఖన భాగములు దేవుడు తన *వాక్యమును యిచ్చుటలో ఆయన ఉద్దేశము తన్ను గూర్చి బయలుపరచుట కొరకైయున్నదని* చూపించును. దేవుడు ఆయన ఆజ్ఞల కంటే ఎక్కువగా మనము యెరుగవలెనని కోరుకొనుచున్నాడు; మనము ఆయనను ఎరుగవలనని కోరుచున్నాడు.[1] యిర్మీయా 31:31–34 నందు, దేవుడు తాను ఇశ్రాయేలీయులతో చేసిన నిబంధన యొక్క స్థానంలో క్రొత్త నిబంధన చేయు దినము వచ్చునని వాగ్దానము చేసెను. ఆ క్రొత్త నిబంధన ప్రజలు తన్ను యెరుగుటకు *సహాయము చేయునని* దేవుడు చెప్పెను (34వ వచనం చూడు). హెబ్రీయులకు 8:7–13 వచనాలు, యిర్మీయా 31వ అధ్యాయమునందు *తెలియజేయబడిన* క్రొత్త నిబంధన క్రీస్తు ద్వారా చేయబడిన నిబంధనయైయున్నదని మనకు తెలుపబడెను.

ఈ ఉద్దేశమును మరింత ముందుకు తీసుకొనిపోవుటకు యేసు వచ్చెను. యెహాను 17:1–5 నందు, తండ్రికి మహిమను తెచ్చుటకు మరియు తండ్రి చేయుటకు ఆయనకిచ్చిన పనిని నెరవేర్చుటకు వచ్చితినని ఆయన చెప్పెను. అట్లు ఆయన చేయుటకు గల తన కారణమును 3వ వచనమునందు వెల్లడి చేసెను: “నిత్యజీవము” అనుగ్రహించుటకు. యేసు ఎట్లు నిత్యజీవమును నిర్వచించెను? అది దేవునిని యెరుగుట మరియు ఆయన పంపిన కుమారుని యెరుగుట అని ఆయన చెప్పెను.

మన హృదయములో ఈ తత్వమును ఉంచుకొనుట దేవుని చిత్తమును గూర్చి నేర్చుకొనుటను మనము ఆలోచించునప్పుడు సహాయము చేయును. ఆయన చిత్తమును

బయలుపరచుటలోని ఆయన యొక్క లక్ష్యము ఆయనను యెరుగుటలో మనకు సహాయము చేయుటైయున్నదని మనము అర్థము చేసుకొనినప్పుడు, దేవుని చిత్తము కేవలము నియమముల పట్టిక అని మనము ఆలోచించునట్లు మాత్రమే కాకుండ ఆ మాటలను భిన్నమైన వైఖరితో చేరుటకు మనము అంగీకరింతుము. ఆత్మచే బయలుపరచబడిన బోధలు "దేవుని సంగతులను (ఆలోచనలను)" అందించుచున్నవి (1 కొరింథీయులకు 2:9-13). ఈ ఆత్మ మాటలను మనము అంగీకరించినప్పుడు, మనము "క్రీస్తు మనస్సు కలిగినవారము" (1 కొరింథీయులకు 2:14-16; ఫిలిప్పీయులకు 2:5; కొలస్సయులకు 3:1, 2 చూడు).

దేవునిని మనము యెరుగవలెనని ఆయన కోరుకొనుచున్నాడు (యెహాను 17:3). ఆయన మనము తన "పరిశుద్ధతలో పాలుపొందవలెనని" (హెబ్రీయులకు 12:10) మరియు "తన కుమారునితో సారూప్యము గల" వారుగా నుండవలెనని కోరుచున్నాడు. (రోమీయులకు 8:29; 2 కొరింథీయులకు 3:18 చూడ), ఆ కుమారుడు "అదృశ్య దేవుని స్వరూపియై" యున్నాడు (కొలస్సయులకు 1:15). దేవుని వ్యక్తిగతమైన స్వభావము నందలి పరిజ్ఞానం ఆయనను యెరుగునట్లు చేయుటకు మనకు సహాయము చేయును.

## ఎట్లు దేవుడు లేఖనములయందున్న తన ఉద్దేశమును నెరవేర్చును

బైబిల్ కేవలము ఆజ్ఞలుగల ఒక పుస్తకము మాత్రమే కాదు (ఆజ్ఞలను పేర్కొనుచున్న భాగములు ఉన్నప్పటికిని); *అంతకంటే ఎక్కువగా, ఆయన సృష్టించుకొన్న మానవునిని దేవునితో సహవాసమును కలుగజేయుటకు ఉద్దేశించబడిన రచనల పరంపరను కలిగియున్నది.* ఎట్లు సహవాసము సాధ్యమో కూడ బైబిల్ చూపించుచున్నది. బైబిలు రచనలు రూపొందుటను పరిశీలించుము. దేవుడు కేవలము జీవితము కొరకైన తన నియమములను యిచ్చుటకు ఉద్దేశించినట్లయిన, బైబిలును అది వున్న రీతికంటే భిన్నముగా మనము ఆశించివుండెడివారము.

ప్రథమముగా, అది ఎంతో పెద్ద గ్రంథముగా ఉండతగినది, ఎందుకంటే జనులు ఆచరించే ప్రతి చిన్న *విషయమునకు* ఒక నియమము అవసరము. నియమములకు సంబంధించిన ఒక భాగము క్రీ.శ. నాల్గవ శతాబ్దము నందు నివసించుచుండిన ప్రజల జీవితముల యందలి ప్రతి దానిని సమకూర్చియుండును. మరొక భాగము పధ్నాలుగవ శతాబ్దము నందు జీవించుచున్న ప్రజలకు సంబంధించిన వాటిపై దృష్టి కేంద్రీకరించును. మరి యింకొక భాగము నందలి నియమములు ఇరవై ఒకటవ శతాబ్దము నందలి జీవితమునకు వర్తించును. మరొక భాగము ఇరవై నాలుగవ శతాబ్దము నందు జీవించుచున్నట్టుగా ఆ జీవితములను నియమించుటకు అవసరమైయుండును.

భిన్నమైన కాల భాగములకు నియమములు కలిగియుండినప్పటికి అది అన్నింటిని సమకూర్చలేదు. మన ప్రపంచము నందలి భిన్నమైన వాటిని గూర్చి ఆలోచించుము. అనేక దేశములకు విస్తృతమైన వాడుకలోవున్న కంప్యూటర్ల కొరకు మరియు అభివృద్ధి చెందుచున్న వైద్యకియ నైతిక విలువలను వర్తింపజేయుటకు చట్టములు (rules) అవసరమైయున్నది.[2] ప్రపంచములోని యితర భాగములలో నివసించుచున్న ప్రజలు అనేక సాంకేతిక పరమైన అభివృద్ధిని చూడలేదు. బైబిలు సమస్త కాలములయందలి సమస్త సందర్భము కొరకైన ప్రతి నియమమును పేర్కొన్నట్టయితే మనకు ఒక పుస్తకము మాత్రమేకాదు, ఒక గ్రంథాలయము

కావలసి ఉండును. జాక్ పి. లేవిస్ ఈలాగు చెప్పెను, "ప్రజలు చేయకూడని ప్రతి సంగతిని ప్రభువు పేర్కొన్నట్టయితే, మన గ్రంథాలయములు వ్రాయబడబోవు యితర పుస్తకములనన్నింటిని కలిగియుండెడివికావు."[3]

అదే విధముగా, బైబిలు కేవలము నియమముల పుస్తకముగా వుండుటకు ఉద్దేశించబడినట్టయితే, అది భిన్నమై మరొక రీతిగా నుండెడిది. బైబిలు నందలి ఒక భాగము ఆజ్ఞలు మరియు నియమములుగా యివ్వబడెను (మొత్తమంతయు కాదు, ఎక్కువగా, నిర్గమకాండము, లేవీయకాండము, సంఖ్యాకాండము మరియు ద్వితీయోపదేశకాండము). కొందరు బైబిలు విషయంలో కలిగివున్న అభిప్రాయమునకు విరుద్ధముగా, బైబిలు నందలి కొన్ని పుటలు అట్టి నియమముల కొరకు కేటాయించబడెను. వృత్తాంతములు, పద్యకావ్యములు, పత్రికలు వంటి సాహిత్యపరమైన శైలిలో బైబిలు వ్రాయబడెను. ఈ శైలి సందర్భోచితముగా కొన్ని ఆజ్ఞలను పేర్కొనును; కాని, సాధారణముగా చూచిన, అవి ఆజ్ఞలను పేర్కొనవు. దేవుడు ఇటువంటి శైలిని ఎన్నుకొనుటలోని వాస్తవము ఏమనగా, బైబిలు ఏలాగు వుండవలెనని ఆయన ఉద్దేశించెనో, దానిని గూర్చిన ఆయన చిత్తమును మనకు తెలియజేయుటయైయున్నది.

చివరిగా, బైబిలు కేవలము ఒక నియమముల పుస్తకముగా వుండవలెనని ఉద్దేశించబడినట్టయితే, అది దేవునిని భిన్నమైన రీతిలో వర్ణించి వుండెడిది. బైబిలు నందలి ఎక్కువ భాగము మనలను దేవుని మూడవ వ్యక్తిని చూచు రీతిలో గమనించుటకు మనలను అనుమతించుచున్నది. ఆయన ఎట్లు అబ్రాహాము, యాకోబు, మోషే, దావీదు మరియు పౌలు వంటి జనులతో సంబంధము కలిగియుండెనో మనము చూతుము. దేవుడు తన యొక్క లిఖితపూర్వకమైన వాక్యమును నియమములతోడి పుస్తకముగా నుండునట్టు ఉద్దేశించినట్టయితే, బైబిలు అంతటిని మనము పది ఆజ్ఞలవలె ఉన్నట్టు మనము ఊహించి వుండెడివారము (నిర్గమకాండము 20:1-17, 23-26; ద్వితీయోపదేశకాండము 5:6-21). ఆయన తనను తాను మొదటి వ్యక్తిగా తెలియజేసెను. ఆయన యేమైతే చేసెనో దానిని మనకు జ్ఞాపకము చేయుచున్నాడు, మరియు తరువాత ఆయన మనము గైకొను ఆజ్ఞలను పేర్కొనుచున్నాడు. ఆయన వాక్యం యిలాంటి దృక్పథమును ఎల్లప్పుడూ తీసుకొనదు అనే విషయం దేవుని ఉద్దేశము యెడల మరియు బైబిలు యెడల మనం ఎలాంటి దృక్పథం కలిగియుండాలో బయలుపరుస్తుంది.

## ముగింపు

మానవులుగా మనము విచక్షణగల ఆలోచనలు కలిగి వుండగలవారమైయున్నాము. అందుచేత మనము దేవుడు ఏమైతే మనలను గ్రహించవలెనని కోరుకొనెనో దానిని తెలుసుకొనుటలో తేడా కలిగిన వారమైయున్నాము. బైబిలు స్వభావమువలన అది దేవుని బయల్పాటు అయివున్నదని మనము పరిశీలించగలము. ఈ బయల్పాటు, దేవునితో మనము సంబంధము కలిగియుండుటకు, మనము ఆయనను యెరుగుటకు దేవుడు కోరుకొనుచున్న దానిని గట్టిగా చెప్పు రీతిలో వెల్లడి చేయబడెను. దేవునివలె నుండుటకు మనము ఎంచుకొనినప్పుడు ఈ సంబంధము సంపూర్ణముగా నివసించును.

బైబిలు పఠనమునందలి మన లక్ష్యము "నియమమును కనుగొనుట" కాదు, గాని దేవుని వలె మరింతగా వుండుటకు మనము యేమి నేర్చుకొనవలెనో అడుగుటైయున్నది.

మరియు ఆయన స్వభావమునకు మరియు చిత్తముతో మరింత దగ్గర సమన్వయము కలిగి జీవించుటకైయున్నది. లేఖనముల మన పఠనము మనము ఎదుర్కొను ప్రతి సందర్భమునకు సరిపడు ఒక ఆజ్ఞను కనుగొనుటకు కాదు. అంతకంటె, యిది "కథలోని నీతిని" వెదకుట కొరకైనట్టుండును మరియు ఎట్లు జీవించవలెనో అను దానిని గూర్చి సరియైన నిర్ణయములను తీసుకొని వచ్చుటైయున్నది. దేవుడు బయలుపరచిన సత్యమును కనుగొని సరిగా అన్వయించుకొనలేమని దీని అర్థం కాదు. "మనకేది సత్యం"[4] అనేదానిని చూచుటకు దేవుడు మనలను వదిలిపెట్టలేదు. ఆయన సత్యమును బయలుపరచెను. మనము ఆ సత్యమును కనుగొనవలెనని ఆశించబడితిమి మరియు మన జీవితములను ఆ సత్యమునకు అనుగుణముగా చేసుకోవలెను.

---

సూచనలు

[1]దేవుడు మనతో సంబంధమును కలిగియుండవలెనని కోరుచున్నాడు, ఏ కొన్ని ఆజ్ఞల పట్టికకు లోనయినట్టుగా – మరమనిషి (robot) లాగున కాదు. రోమీయులకు 3:23 నందు పాపమును గూర్చిన పౌలు యొక్క వివరణ – "దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుట" – దేవుని ఆజ్ఞలను గాక, ఆయన స్వభావమును నొక్కి చెప్పుచున్నది. పాపము చేసినప్పుడు, దేవుని స్వభావములోని కొంత భాగము వలె నుండుటలో మనము విఫలము చెందితిమి. పాపము లేకుండవుండుట అను స్వభావలక్షణము దేవుని వలె మనము వుండుటైయున్నదని అర్థము. అప్పుడు, అది పాపమును తప్పించుకొనుటకు ఆలోచనను కలిగించును, ప్రజలు ఆయనను యెరుగవలెనని మరియు ఆయన వలె నుండవలెనునది ప్రజలపట్ల దేవుని లక్ష్యమైయున్నది. [2]కేబుల్ టి.వి. క్రొత్తగా వచ్చినప్పుడు, నా స్నేహితుడొకడు, ముఖ్యమైన (premium) చానల్స్‌లను కొన్నింటిని వాటికొరకు డబ్బు కట్టకుండగానే స్వీకరించవచ్చునని "కాకతీయముగా" కనిపెట్టెను. కేబుల్ కంపెనీ వారు అతడు ఆలా చేయుటను ఉద్దేశించ పోయినప్పటికిని, అతడు చేసిన దాంట్లో ఎటువంటి చట్ట వ్యతిరేకమైనది లేదని వారు అతనికి చెప్పిరి. (అప్పటి నుండి చట్టములు దీనికి సంబంధించి యిప్పుడు నియంత్రణను ఎక్కువ చేసెను.) వివరణాత్మకమైన బైబిలు ఆజ్ఞ "నీవు ముఖ్యమైన కేబుల్ చానల్స్ (premium cable channels)లను నీవు డబ్బులు చెల్లించకుండ పొందకూడదు" అని చెప్పక పోయినప్పటికిని అది దొంగతనమునకు వ్యతిరేకముగానున్న దేవుని నైతిక చట్టము యొక్క నియమములను అతిక్రమించును. [3]Cecil May, Jr., నందు చెప్పబడెను, "వాయిద్య సంగీతము: విశ్వాసము లేదా అభిప్రాయము," *Freed-Hardeman University Preachers and Church Workers Forum* (1991): 17. [4]ఈ తత్వజ్ఞానము ("postmodernism") ఆధునికతకు ముందు అని తెలియుచున్నది, ఇది ప్రాథమికముగ సాపేక్షసిద్ధాంతమైయున్నది (relativisim) – సత్యము ఒకొక్క వ్యక్తికి మారుచుండునను ఆలోచన, భిన్నమైన కాలములు మరియు పరిస్థితులపై ఆధారపడి యుండును. సాపేక్షవాది (relativist) ప్రతి సమయమునందు మరియు పరిస్థితియందు ఒకటి మాత్రమే ఎల్లప్పుడు సత్యమైయుండును. అనగా ప్రతి సమయమునందు మరియు పరిస్థితియందు యేదియు ఎల్లప్పుడు సత్యము కాదు అని వాదించును. ఇది పరస్పర విరుద్ధమైన గందరగోళమైనదై యున్నది. ఏదైనను "నాకు ఏమైయున్నది" అని మాట్లాడుటను ఊహించుట లేఖన భాగము యొక్క అర్థము పూర్తిగా ఒకదానికి చెందినదై యుండును. ఆ వ్యాఖ్యానపు మాట ఒకనికి ఒక రకముగా అర్థమిచ్చును. మరియు మరియొకనికి దానికి విరుద్ధముగా అర్థమిచ్చును, అయితే ఒక విధముగా రెండును సరియైయున్నది. ఇది, కూడ, అర్థములేనిదైయున్నది. మనము ప్రతి విషయమునకు ఒక *నియమమును* కలిగిలేమని చెప్పుట ప్రతి విషయమును గూర్చి *సత్యమును* కలిగిలేమని చెప్పుట కాదు. సత్యము వెల్లడియాయెనని మరియు ఒక వ్యక్తినుండి మరొక వ్యక్తికి మార్పు చెందదని మనము ఖచ్చితముగా చెప్పగలము. మనము సత్యమును సరిగా అర్థము చేసుకొనినట్టయితే, మీకు యేదైతే సత్యమైయున్నదో అదే నాకును సత్యమై యుండునని మనము యెరుగుదము.